యన్.టి.ఆర్. జిల్లా పోలీసు కమిషనర్ కార్యాలయము , విజయవాడ

పత్రికా ప్రకటన తేది: 17-01-2024.

## "సామాజిక న్యాయ డా॥ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ" ప్రారంభోత్సవ సభ కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ మళ్ళింపులు

విజయవాడ ఇందిరా గాంధి మున్సిపల్ స్టేడియం నందు ది 19-1-2024 వ తేదీన జరుగు **"సామాజిక న్యాయ డా॥ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ" ప్రారంభోత్సవ సభ** కార్యక్రమము సందర్భముగా విజయవాడ వెలుపల మరియు విజయవాడ నగరములో ట్రాఫిక్ మళ్ళింపులు మరియు కార్యక్రమమునకు వివిధ జిల్లాల నుండి వచ్చు వాహనములకు మార్గములు మరియు పార్కింగ్ ప్రదేశములు కల్పించడమైనది.

**ది.19-1-2024 ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు విజయవాడ వెలుపల భారీ మరియు మద్యతరహా రవాణా వాహనములరాకపోకల మళ్లింపులు:-**

- **హైదరాబాద్ నుండి విశాఖపట్నం మరియు విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపుకు భారీ మరియు మద్యతరహా రవాణా వాహనముల రాకపోకల మళ్లింపులు:**
  - ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి కొండూరు – మైలవరం– నూజివీడు –హనుమాన్ జంక్షన్ వైపుకు మళ్ళించ బడును. (ఇరువైపులా).
- **విశాఖపట్నం నుండి చెన్నై మరియు చెన్నై నుండి విశాఖపట్నం వైపుకు భారీ మరియు మద్యతరహా రవాణా వాహనముల రాకపోకల మళ్లింపులు:**
  - హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ – పామర్రు – అవనిగడ్డ – రేపల్లె– బాపట్ల – చీరాల – త్రోవగుంట – ఒంగోలు జిల్లా మీదుగా మళ్ళించ బడును. (ఇరువైపులా).
- **గుంటూరు నుండి విశాఖపట్నం మరియు విశాఖపట్నం నుండి గుంటూరు వైపుకు భారీ మరియు మద్యతరహా రవాణా వాహనముల రాకపోకల మళ్లింపులు:**
  - గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను బుడంపాడు వద్ద , తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్ , పెనుమూడి బ్రిడ్జ్ మిధుగా అవనిగడ్డ, పామర్రు – గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు మళ్ళించ బడును. (ఇరువైపులా)
- **చెన్నై నుండి హైదరాబాద్ మరియు హైదరాబాద్ నుండి చెన్నై వైపుకు భారీ మరియు మద్యతరహా రవాణా వాహనముల రాకపోకల మళ్లింపులు:**
  - చెన్నై నుండి హైదరాబాద్ వైపు వెళ్ళే వాహనాలు మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ళు, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్ పల్లి మీదుగా హైదరాబాద్ వెళ్ళవలెను. (ఇరువైపులా)

**ది.19-1-2024 ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విజయవాడ నగరములో వాహనముల రాకపోకల మళ్లింపులుఆర్ టి.సి.బస్సుల మళ్ళింపులు:**

- విశాఖపట్నం నుండి వచ్చు ఆర్.టి.సి. బస్సులు రామవరప్పాడు రింగు –మహానాడు జంక్షను –నోవోటెల్ హోటల్ వద్ద బెంజి సర్కిలు పాత ఫ్లైఓవర్ మీదుగా –స్క్యూబ్రిడ్జి –వారధి జంక్షను నుండి పి.యన్.బి.యస్.కు వెళ్ళవలయును.
- మచిలీ పట్నం నుండి వచ్చు ఆర్.టి.సి. బస్సులు తాడిగడప నుండి 100 అడుగులు రోడ్డు ఎనికెపాడు – ప్రసాదంపాడు –రామవరప్పాడు రింగు –మహానాడు జంక్షను –నోవోటెల్ హోటల్ వద్ద బెంజి సర్కిలు పాత ఫ్లైఓవర్ మీదుగా –స్క్యూబ్రిడ్జి –వారధి జంక్షను నుండి పి. యన్.బి.యస్.కు వెళ్ళవలయును.

- పి.యన్.బి.యస్ నుండి విశాఖపట్నం వెళ్ళు ఆర్.టి.సి.బస్సులు –పి.సి.ఆర్.జంక్షను – ప్రకాశం విగ్రహం జంక్షను –కుడివైపుకు తిరిగి –పాత గవర్నమెంట్ ఆసుపత్రి రోడ్డు –ఏలూరు లాకులు –జి.యస్.రాజు రోడ్డు లో సీతన్నపేట సిగ్నల్ జంక్షను వద్ద నుండి బి.ఆర్.టి.యస్. రోడ్డు లో శారద కాలేజీ జంక్షను –ఫుడ్ జంక్షను –పడవల రేవు జంక్షను –గుణదల –రామవరప్పాడు రింగ్ –విశాఖపట్నం వైపు వేల్లవలయును.
- పి.యన్.బి.యస్ నుండి మచిలీ ట్నం మరియు గుడివాడ వెళ్ళు ఆర్.టి.సి.బస్సులు: పి.సి.ఆర్.జంక్షను ఆర్.టి.సి.Y జంక్షను –చల్లపల్లి బంగ్లో-హనుమాన్ పేట-ఏలూరు లాకులు –సీతన్నపేట గేటు వద్ద బి.ఆర్.టి.యస్. రోడ్డు మీదుగా పడవల రేవు –గుణదల –రామవరప్పాడు రింగ్ వద్ద నుండి –ఎనికెపాడు జంక్షను వద్ద నుండి తాడిగడప 100 అడుగులు రోడ్డు మీదుగా వెళ్ళ వలయును.
- బెంజ్ సర్కిలు నుండి బందరు రోడ్డు మీదుగా పి.సి.ఆర్ వైపుకు వెళ్ళు సిటీ బస్సులు బెంజి సర్కిలు నుండి –పకీరుగుడెం జంక్షను –స్క్రూబ్రిడ్జి –వారధి జంక్షను – పి.యన్.బి.యస్.కు చేరుకోనవలయును.
- పి.యన్.బి.యస్ సిటీ బస్ టెర్మినల్ నుండి ఇబ్రహింపట్నం వెళ్ళు సిటీ బస్సులు–పి.యన్.బి.యస్.మధ్య గేటు నుండి–రాజీవ్ గాంధీపార్కు–కనకదుర్గా ఫ్లైఓవర్–స్వాతి జంక్షన్ నుండి ఇబ్రహింపట్నం వైపుకు వెళ్ళ వలయును.
- బెంజ్ సర్కిల్ నుండి పోలీసు కంట్రోలు రూమ్ వరకూ మరియు పోలీసు కంట్రోలు రూమ్ నుండి బెంజ్ సర్కిల్ వరకు బందరు రోడ్డు పై డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చు వాహనములు తప్ప ఏ విధమైన ఇతర వాహనములు అనుమతించబడవు. అదే విధముగా రూట్ నెం 5 లో డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చు వాహనములు మాత్రమె అనుమతించబడును.
- విజయవాడ ఏలూరు రోడ్డు సీతారామపురం సిగ్నల్ జంక్షను (దీప్తి జంక్షన్ ) నుండి రెడ్ సర్కిల్ వరకు డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చు వాహనములు తప్ప ఏ విధమైన వాహనములు అనుమతించబడవు.
- శిఖామణి సెంటర్ నుండి వాటర్ ట్యాంక్ రోడ్డు లోనికి బందరు రోడ్డు వైపుకు ఏవిధమైన వాహనములు అనుమతించబడవు.

**డా.బి. ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభ కార్యక్రమమునకు వచ్చు నాయకులు/కార్యకర్తల బస్సులు/కార్లు/టాటా మాజిక్/ఆటోల పార్కింగ్ సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల వివరములు.**

| | | |
|---|---|---|
| 1. | సిటి ఆర్మడ్ రిజేర్వే గ్రౌండ్ పార్కింగ్ | గౌరవ మంత్రివర్యులు /యం.పి.లు/యం.యల్.ఏలు /యం.యల్.సి.లు/కార్పొరేషన్ చైర్మన్లు **కార్లు** |
| 2. | ఆంధ్రా లయోలా కాలేజి గ్రౌండ్-1, 2,3,4 | శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుండి వచ్చు బస్సులు |
| 3. | బి.ఆర్.టి.యస్ రోడ్డు పార్కింగ్ | పార్వతీపురం, మన్యం , అల్లూరి సీతారామ రాజు, విశాకపట్నం , అనకాపల్లి, కాకినాడ, తుఉర్పు గోదావరి , డా . బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ , పశ్చిమ గోదావరి , ఏలూరు జిల్లాల నుండి వచ్చు బస్సులు |
| 4. | సిద్దార్ధ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ | గుంటూరు , పల్నాడు , బాపట్ల , ప్రకాశం , శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు , తిరుపతి, చిత్తూర్ , అన్నమయ్య , వై.యస్.ఆర్ , నంద్యాల జిల్లాల నుండి వచ్చు బస్సులు |
| 5. | సిద్దార్ధ హోటల్ మేనేజ్మెంట్ గ్రౌండ్ | కర్నూల్ , అనంతపురము , శ్రీ సత్య సాయి జిల్లాల నుండి వచ్చు బస్సులు |
| 6. | కేంద్రీయ విద్యాలయము, మధురానగర్ జంక్షన్ వద్ద | కృష్ణా జిల్లా నుండి వచ్చు బస్సులు |
| 7. | జింఖానా గ్రౌండ్& పాత గవర్నమెంట్ ఆసుపత్రి రోడ్డు | ఎన్టీఆర్ జిల్లా నుండి వచ్చు బస్సులు |

## కార్యకర్తలు వచ్చు బస్సులు/ఆటోలు ఇందిరా గాంధి స్టేడియంకు వెళ్ళు మార్గము మరియు పార్కింగ్ ప్రదేశమునకు వెళ్ళు మార్గము:

- గౌరవ మంత్రివర్యులు /యం.పి.లు/యం.యల్.ఏలు/యం.యల్.సి.లు/కార్పొరేషన్ చైర్మన్లు కార్లు ఇందిరా గాంధి మునిసిపల్ స్టేడియం ఎదురుగా వున్న పోలీసు గ్రౌండ్ నందు పార్కింగ్ సదుపాయం కల్పించడం జరిగినది.
- జగ్గయ్య పేట, నందిగామ, మైలవరం, తిరువూరు వైపు నుండి వచ్చు కార్యకర్తల బస్సులు/ఆటోలు – కనకదుర్గా ఫ్లైఓవేర్ మీదుగా వచ్చి –పి.యన్.బి.యస్.-కృష్ణలంక పోలీసు స్టేషన్ –రాఘవయ్య పార్క్ అండర్ పాస్ వద్ద దిగి వారి వాహనములను బందర్ రోడ్డు, బందర్ లాకులు, పి.సి.ఆర్ జంక్షన్, ప్రకాశం విగ్రహం జంక్షన్, పాత గవర్నమెంట్ ఆసుపత్రి రోడ్డు మరియు గాంధి నగర్ జింఖాన మైదానంలో పార్క్ చేసుకొనవలెను.
- మచిలీపట్నం మరియు గుడివాడ వైపు నుండి వచ్చు కార్యకర్తల బస్సులు తాడిగడప వద్ద కుడివైపుకు తిరిగి 100 అడుగుల రోడ్డు, ఎనికేపాడు, రామవరప్పాడు రింగ్ వద్ద ఎడమ వైపుకు తిరిగి గుణదల మీదుగా – పడవల రేవు – చుట్టుగుంట-దీప్తి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి –పుష్ప హోటల్ –రెడ్ సర్కిలు శిఖామణి సెంటరు మధ్యలో స్టేడియం గేటు నెం 5 వద్ద వాహనములు దిగి , వారి వాహనములు శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి –మెట్రో జంక్షను – చుట్టుగుంట –అల్లూరి సీతారామరాజు బ్రిడ్జి, బి.ఆర్.టి.యస్. రోడ్డు – మధురానగర్ జంక్షన్ వద్ద వున్న కేంద్రీయ విద్యాలయం మైదానములో పార్క్ చేయవలెను.
- గుంటూరు వైపు నుండి వచ్చు కార్యకర్తల బస్సులు – కనక దుర్గా వారధి –-నేతాజీ బ్రిడ్జి జంక్షన్ – స్క్యూబ్రిడ్జి – బెంజ్ సర్కిలు– అక్కడ ఎడమ వైపుకు బందర్ రోడ్ లోనికి ప్రవేశించి-వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ దిగి వారి వాహనములను నేతాజీ బ్రిడ్జి జంక్షన్ – స్క్యూబ్రిడ్జి –బెంజ్ సర్కిలు-నిర్మలా జంక్షన్ –పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్ – సిద్దార్ద పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ నందు పార్క్ చేయవలెను.
- గుంటూరు వైపు నుండి వచ్చు కార్యకర్తల బస్సులు – కనక దుర్గా వారధి –-నేతాజీ బ్రిడ్జి జంక్షన్ – స్క్యూబ్రిడ్జి – బెంజ్ సర్కిలు– అక్కడ ఎడమ వైపుకు బందర్ రోడ్ లోనికి ప్రవేశించి-వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ దిగి కుడి వైపుకు తిరిగి – బందర్ రోడ్ లో పి.వి.పి. జంక్షను వద్ద ఎడమ వైపుకు తిరిగి ఆర్ .ఆర్. దర్బార్ వద్ద కుడి వైపుకు తిరిగి సిద్దార్థ పబ్లిక్ స్కూల్ నందు పార్క్ చేసుకొనవలయును.
- విశాఖపట్నం వైపు నుండి వచ్చు బస్సులు రామవరప్పాడు రింగ్ వద్ద కుడి వైపుకు తిరిగి గుణదల మీదుగా–పడవల రేవు–చుట్టుగుంట-దీప్తి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి –పుష్ప హోటల్–రెడ్ సర్కిలు శిఖామణి సెంటరు మధ్యలో స్టేడియం గేటు నెం 5 వద్ద వాహనములు దిగి,వారి వాహనములు శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి –మెట్రో జంక్షను–చుట్టుగుంట పడవల రేవు-గుణదల-ఇ.యస్.ఐ రోడ్డు కటింగ్ వద్ద 'U' టర్న్ తీసుకొని ఇ.యస్.ఐ బస్ స్టాప్ వద్ద ఎడమకు తిరిగి–డెంటల్ కాలేజి రోడ్డు–లయోలా కాలేజి మెయిన్ గేటు నుండి కాలేజి మైదానము లో పార్క్ చేయవలయును.
- తూర్పు మరియు పశ్చిమ గోదావరి, వైపు నుండి వచ్చు బస్సులు రామవరప్పాడు రింగ్ వద్ద కుడి వైపుకు తిరిగి గుణదల మీదుగా – పడవల రేవు –చుట్టుగుంట-దీప్తి సంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి –పుష్ప హోటల్ –రెడ్ సర్కిలు శిఖామణి సెంటరు మధ్యలో స్టేడియం గేటు నెం.5 వద్ద వాహనములు దిగి , వారి వాహనములు శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి –మెట్రో జంక్షను – చుట్టుగుంట– నేరుగా అల్లూరు సీతారామరాజు వంతెన – గులాబి తోట టర్నింగ్ – మధురానగర్ జంక్షను వద్ద బి.ఆర్.టి.యస్ లో పార్క్ చేయవలయును.

**గమనిక :**

1. 108 అంబులెన్సు మరియు యితర అత్యవసర వాహనములు నగరములో ఏమార్గములో నైన వెళ్లవచ్చునని వాటిని అనుమతించ వలసినదిగా పోలీసు వారికి తగిన సూచనలు ఇవ్వడమైనది.
2. "డా బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ" ప్రారంభోత్సవ సభ కు వచ్చిన ఏ వాహనములు నగరములోని రోడ్లపై నిలుపకుండ, ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలుగకుండా చూడవలెనని పోలీస్ వారి సూచన.

★★★★★